www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
యాదాద్రి భువనగిరి | శనివారం 27, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 216 | పేజీలు: 08 | వెల: 5/



## శాసనసభ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తిరుపతి


- మండలి కార్యదర్శిగా వి.నరసింహా చార్యులు కొనసాగింపు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): శాసనసభ కార్యదర్శి ఛాంబర్‌లో ప్రస్తుత లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు నుండి తిరుపతి బాధ్యతలు మిగతా 2లో..

# మూడేళ్లలో గ్లోబల్ సిటీ!

- ఫ్యూచర్ సిటీని ఓ కొలిక్కి తీసుకు రావడమే లక్ష్యం
- పరిశ్రమల ఆకర్షణ, పెట్టుబడుల సమీకరణ ముఖ్యం.. జాప్యం లేకుండా ప్రణాళికలన్నీ అమలు కావడంపైనే దృష్టి
- హెల్త్ పాలసీని సమర్థంగా అమలు చేయడమూ కీలకమే.. అందుకే ఆ రంగంలో సమర్థుడైన జయేశ్‌కు బాధ్యత
- గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో పెట్టుబడుల సమీకరణలో పాత్ర.. డెవలపర్లు, ప్రభుత్వం మధ్య సమన్వయానికీ ముఖ్యం





హైదరాబాద్, డిసెంబరు 26 (వార్త వేదిక సూర్య): కోర్ అర్బన్ రీజియన్.. ఫ్యూచర్ సిటీ.. మూసీ అభివృద్ధి.. గ్రీన్ ఫీల్డ్ హైవేలు.. రాబోయే రోజుల్లో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులూ వచ్చేది ఇక్కడికే! ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రిక కూడా! దీనిని నాలుగో, గ్లోబల్ సిటీగా మార్చాలని ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. రాబోయే మూడేళ్లలోనే దీనిని ఓ కొలిక్కి తీసుకు రావాలనీ పావులు కదుపుతున్నారు. అందుకే, పరిశ్రమలు, పెట్టుబడుల శాఖల్లో పని చేసి గతంలో బీఆర్ఎస్ హయాంలోనూ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించిన, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. శివారు మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనంతో అతి పెద్ద నగరంగా మారిన మెగా హైదరాబాద్ అభివృద్ధి బాధ్యతను ఆయనకు ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులను రాబట్టేందుకు రాబోయే మూడేళ్లు అత్యంత కీలకం కావడంతో ఆయన నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేనా.. భవిష్యత్తులో పాలనపరంగానూ ఇది అత్యంత శక్తిమంతమైన ప్రాంతం కానుంది. ఈ నేపథ్యంలోనే, విధాన నిర్ణయాల్లో జాప్యం లేకుండా ఉండడమే కాకుండా అభివృద్ధి పనుల పర్యవేక్షణకు, కేంద్రం నుంచి నిధులు రాబట్టుకునేందుకు సమర్థులైన అధికారులను నియమించాలని ప్రభుత్వం భావించింది. అందుకే, పరిశ్రమలను ఆకర్షించడం, పెట్టుబడులను రాబట్టడంలో అనుభవజ్ఞుడైన జయేశ్ రంజన్‌ను అందుకు ఎంపిక చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే ఎన్నికల్లోపే నాలుగో సిటీ నిర్మాణం కావాలంటే కోర్ అర్బన్ పరిధిలో ప్రభుత్వం అనుకున్న ప్రణాళికలను అత్యంత వేగంగా అమలు చేయాలి. ఇందులో అత్యంత ముఖ్యమైనది మిగతా 2లో..



## జీ రామ్ జీపై కాంగ్రెస్ జంగ్ సైరన్!

- దేశవ్యాప్త పోరుకు సిద్ధమైన హస్తం పార్టీ
- నేడు ఇందిరా భవన్‌లో సీడబ్ల్యూసీ సమావేశం
- ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి దామోదర

న్యూఢిల్లీ, డిసెంబరు 26 (వార్త వేదిక సూర్య): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంతో పాటు ఆ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై దేశవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో శనివారం న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్వహించనుంది. పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించి, దానిని 'జీ రామ్ జీ'గా మార్చడం వెనుక ఉన్న రాజకీయ కుట్రను ప్రజలకు వివరించడమే కాకుండా, రాష్ట్రాలపై కేంద్రం మోపుతున్న అదనపు ఆర్థిక భారంపై అవగాహన కల్పించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రే సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఢిల్లీకి చేరుకున్నారు. అలాగే, తెలంగాణ నుంచి సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరా రెడ్డి, గిడుగు రుద్రరాజు సమావేశంలో పాల్గొననున్నారు. మిగతా 2లో..



## 16 ఏళ్లలోపు వారికి ఇంటర్నెట్ నిషేధం

- ఆస్ట్రేలియా తరహాలో చట్టం తీసుకురావచ్చేమో పరిశీలించండి
- కేంద్రానికి మద్రాస్ హైకోర్టు సూచన

చెన్నై, డిసెంబరు 26 (వార్త వేదిక సూర్య): ఆస్ట్రేలియా తరహాలో 16 ఏళ్లలోపు చిన్నారులకు ఇంటర్నెట్ వినియోగం నిషేధించేలా ప్రత్యేక చట్టం చేయడంపై పరిశీలించాలని మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం కేంద్రప్రభుత్వానికి సూచించింది. అంతేగాక సోషల్ మీడియాపై అవగాహనా ప్రచారాన్ని సమర్థవంతంగా చేయాలని ఆదేశించింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం అమలు చేసిన లాంటి చట్టం మన దేశంలో కూడా అమలులోకి వచ్చే వరకు అందుబాటులో ఉన్న అన్ని మీడియాల ద్వారా అవగాహన కల్పించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు మిగతా 2లో..



## నీటి పారుదల ప్రాజెక్టులపై రేపు సీఎం రేవంత్ సమీక్ష

- బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయింపులు, చేసిన ఖర్చులు, అప్పులపై ఆరా..
- అధిక వడ్డీకి తెచ్చిన అప్పులపై చర్చ
- అసెంబ్లీ శీతాకాల సమావేశాల నేపథ్యంలో నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 26 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం(28న) అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. 2014 నుంచి 2023 దాకా నీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వం అనుసరించిన విధానం, కేటాయింపులు, వెచ్చించిన నిధులు, జరిగిన నష్టంపై ఈ సమీక్షలో చర్చించనున్నారు. భారీ వడ్డీతో తీసుకున్న రుణాలు, ఈ రెండేళ్ల కాలంలో ఆ రుణభారం తీర్చడానికి ఏ మేరకు చెల్లింపులు చేయాల్సి వచ్చిందన్న దానిపైనా సమీక్షించనున్నారు. మిగతా 2లో..

## ఇంట్లో గజగజ.. బయటి కాస్త వెచ్చగా..!



- ఫలితంగా రోజంతా ఇంట్లో భరించలేని చలి
- మేఘాలు లేక నేరుగా దూసుకొస్తున్న కిరణాలు
- గాలిలో తేమ తగ్గడంతో బయట కాస్త వేడి
- రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితి
- గత పదేళ్లలో ఈసారే ఎక్కువగా చలి తీవ్రత
- చాలాచోట్ల 9-10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- పెరిగిన రూమ్ హీటర్లు, గీజర్ల విక్రయాలు
- సంక్రాంతి తర్వాత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

హైదరాబాద్, డిసెంబరు 26 (వార్త వేదిక సూర్య): ఇంట్లో ఉంటే గజగజ.. బయటికి వెళ్తే మాత్రం కాస్త వెచ్చగా..! రాష్ట్రంలో నెలకొన్న చిత్రమైన వాతావరణ పరిస్థితి ఇది. సాధారణంగా ఇంట్లో వెచ్చగా ఉండి, బయటికి వెళితే చలివేయాలి.. కానీ ఇప్పుడు దీనికి పూర్తి విరుద్ధంగా జరుగుతోంది. ఉదయం పది గంటల వరకు ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే... ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. ఎవరిని కదిలించినా ఇదే మాట చెబుతున్నారు. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి 'కోల్డ్ బ్యాటరీ ఎఫెక్ట్' ఏర్పడుతోంది. ఉదయం ఎండతో వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా... ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. ఇక రెండో అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. ఎండ చురుక్కుమంటోంది. ఈ తీవ్రతకు నేల, పరిసరాలు వేడెక్కి బయట వెచ్చదనం నెలకొంటోంది. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. మిగతా 2లో..



## సీపీఎం కంచుకోటలో కాషాయ పతాకం

త్రివేండ్రం కొత్త మేయర్‌గా బీజేపీ నేత వీవీ రాజేశ్ ఎన్నిక

తిరువనంతపురం, డిసెంబరు 26: నాలుగు దశాబ్దాలుగా సీపీఎం కంచుకోటగా ఉన్న తిరువనంతపురం నగరంలో ఇప్పుడు కాషాయ పతాకం ఎగురుతోంది. ఇటీవలి ఎన్నికల్లో 101 వార్డుల కార్పొరేషన్‌లో 100 స్థానాలకు ఎన్నికలు జరుగగా..

బీజేపీ 50 స్థానాలు గెలుచుకుంది. సీపీఎం సారథ్యంలోని ఎల్‌డీఎఫ్ 29, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 21, ఇండిపెండెంట్లు రెండు చోట్ల గెలిచారు. నగర మేయర్‌గా బీజేపీ తరఫున ఆ పార్టీ నేత వీవీ రాజేశ్ బరిలో నిలువగా.. ఆయనకు 51 ఓట్లు లభించాయి. ఎల్‌డీఎఫ్ అభ్యర్థి శివాజీకి 29, యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ శబరినాథన్‌కు 19 ఓట్లు వచ్చాయి. రాజేశ్‌కు ఒక స్వతంత్రుడు మద్దతిచ్చారు. రెండో ఇండిపెండెంట్ ఓటింగ్‌లో పాల్గొనలేదు. కేంద్ర మంత్రి సురేశ్ గోపి తదితరుల సమక్షంలో రాజేశ్ మేయర్‌గా పదవీప్రమాణం చేశారు. డిప్యూటీ మేయర్‌గా బీజేపీ మహిళా కౌన్సిలర్ జీఎస్ ఆశానాథ్ ఎంపికయ్యారు. రాష్ట్రంలో త్రిపునిథుర, పాలక్కాడ్ మున్సిపాలిటీలను కూడా బీజేపీ చేజిక్కించుకుంది. పాలక్కాడ్‌లో హ్యాట్రిక్ సృష్టించింది.



## ఫోన్ అక్రమ ట్యాపింగ్‌లో.. రాజకీయ కోణంపై సిట్ దృష్టి

- 2023 నవంబరు కంటే ముందు ట్యాపింగ్‌పై నజర్
- సెఫాలజిస్ట్ ఆరా మస్తాన్ మళ్లీ విచారణ
- త్వరలో బీఆర్ఎస్ నేతలకు పిలుపు
- కవిత భర్త అనిల్ కుమార్‌నూ విచారించే అవకాశం
- ప్రభాకర్‌రావును వదిలేసిన సిట్

హైదరాబాద్, డిసెంబరు 26 (వార్త వేదిక సూర్య): ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ కుట్ర కోణాన్ని వెలికి తీసేందుకు కొత్త సిట్ బృందం వ్యూహాత్మకంగా మిగతా 2లో..




## 20 మంది వీర బాలలకు పురస్కారాల ప్రదానం

బహూకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అవార్డులు అందుకున్న వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విశ్వనాథ్, శివాని

న్యూఢిల్లీ, డిసెంబరు 26(వార్త వేదిక సూర్య): వివిధ రంగాల్లో ప్రతిభ చూపించిన పిల్లలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారా'లను బహూకరించారు. ధైర్యసాహసాలు, సామాజిక సేవలు, పర్యావరణం, క్రీడలు, కళలు–సంస్కృతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అసాధారణ విజయాలను సాధించినందుకు వీటిని మిగతా 2లో..

## 20 మంది వీర బాలలకు పురస్కారాల ప్రదానం

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. వీర్ బాల్ దివస్‌ను పురస్కరించుకొని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 18 రాష్ట్రాలకు చెందిన 20 మంది పిల్లలకు వీటిని ప్రదానం చేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో తెలంగాణలోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన 16 ఏళ్ల పర్వతరోహకుడు విశ్వనాథ్ కార్తికేయ్, ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాకు చెందిన 17 ఏళ్ల పారా అథ్లెట్ క్రీడాకారిణి శివాని హొసూరు ఉప్పర ఉన్నారు. రికార్డులు సృష్టిస్తున్న క్రికెట్ క్రీడాకారుడు వైభవ్ సూర్యవంశీ కూడా పురస్కారం అందుకున్నాడు.

### విశ్వనాథ్ పేరిట 4 ప్రపంచ రికార్డులు

తెలంగాణలోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన 16 ఏళ్ల పడకంటి విశ్వనాథ్ కార్తికేయ్ పర్వతరోహకుడు. ఈ ఏడాది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడం ద్వారా 'సెవెన్ సమ్మిట్స్' ఛాలెంజ్‌ను పూర్తి చేసిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడిగా నిలిచాడు. విశ్వనాథ్ పేరిట నాలుగు ప్రపంచ రికార్డులు ఉన్నాయి. అందులో ఎల్‌బ్రూస్ పర్వతాన్ని కేవలం 24 గంటల్లోనే ధిరోహించిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు కూడా ఒకటి. విశ్వనాథ్ ఆరు ఖండాల్లోని 20కి పైగా పర్వతాలను అధిరోహించాడు.

## 16 ఏళ్లలోపు వారికి ఇంటర్నెట్ నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తులు జస్టిస్ జి.జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్‌లతో కూడిన మదురై ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అశ్లీల చిత్రాలు సులువుగా అందుబాటులో ఉంటున్న ఇంటర్నెట్‌ను చిన్నారులు వీక్షించకుండా చర్యలు చేపట్టాలంటూ విజయ్‌కుమార్ అనే సామాజిక సేవా కార్యకర్త దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై స్పందించిన ధర్మాసనం ఈ మేరకు సూచనలు చేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఇంటర్నెట్‌లో అశ్లీల చిత్రాలు పుంఖానుపుంఖాలుగా అందుబాటులో ఉంచుతున్నారని, అలాంటి చిత్రాలను ఎవరైనా సులువుగా చూసే అవకాశం ఉందని వివరించారు. దీని వల్ల చిన్నారుల భవిష్యత్తు పాడవుతుందని, చిన్నారుల సంరక్షణ చట్టాల ప్రకారం ఇలాంటి అశ్లీల చిత్రాలను నిషేధించేలా చర్యలు చేపట్టాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. చిన్నారులు ఇలాంటి అశ్లీల చిత్రాలు చూడకుండా ఉండేలా కొత్త సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టాల్సిన అవసరముందని, ఈ చిత్రాలు వీక్షించడం ద్వారా వారి మానసిక స్థితి పక్కదోవ పట్టే అవకాశముందని అభిప్రాయపడింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం తరహాలో 16 ఏళ్లలోపు వారు ఇంటర్నెట్ చూడకుండా ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరముందని సూచించింది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. పిల్లల హక్కుల పరిరక్షణకు అవగాహన కల్పించడం జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్, తమిళనాడు బాలల హక్కుల రక్షణ కమిషన్ చట్టబద్ధమైన విధి అని స్పష్టం చేసింది.

## జీ రామ్ జీపై కాంగ్రెస్ జంగ్ సైరన్!

(మొదటి పేజీ తరువాయి)

కాగా, భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ సేవలను గుర్తు చేసుకున్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## ఇంట్లో గజగజ.. బయటి కాస్త వెచ్చగా..!

(మొదటి పేజీ తరువాయి)

గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6–8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ దెబ్బకు చాలా మంది రూమ్ హీటర్లు, నీటిని వేడి చేసే గీజర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ ఏడాది వాటి అమ్మకాల్లో 15శాతం వృద్ధి నమోదైందని వ్యాపారులు చెబుతున్నారు. రూమ్ హీటర్లకు డిమాండ్ బాగా ఉంటోందని, ఈ–కామర్స్ సైట్లలో కొనుగోళ్లు జరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

### సంక్రాంతి నుంచి ఉపశమనం

తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్ ' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ ఆక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18–19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు (కోల్డ్‌వేవ్) కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3–4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు.

## నూతన సంవత్సరం 2026



అన్నమో రామచంద్రా అని
అడుకుంటున్న అభాగ్యుల ఆకలికేకలు
పక్కన పెట్టి నూతన సంవత్సర
వేడుకల్లో పాల్గొందామా

రైతన్న ఉరి కొయ్య ఉయ్యాలలో
ఉగుతూ వుంటే నూతన సంవత్సర
వేడుకల్లో పాల్గొందామా

పొగ గొట్టంలో నల్లటి భూతం
పకృతి మాతను కప్పేస్తుంటే
నూతన సంవత్సర శుభాకాంక్షలు
తెలియజేసుకుందామా

బాణాసంచాలు పేలుస్తు
పెద్ద పెద్ద శబ్ధాలు చేస్తూ
పకృతికి మరియు సాటివారికి
హాని కలిగిస్తూ వుంటే
నూతన సంవత్సర శుభాకాంక్షలు
తెలియజేసుకుందామా

ప్రాచ్యత దేశ వ్యామోహంలో పడి
మన సంప్రదాయాలను మరచి
కేకులు పబ్బులు అంటూ
నూతన సంవత్సర
వేడుకల్లో పాల్గొందామా

ఒక్కసారి ఆలోచిస్తారని ఆశిస్తూ
అభాగ్యుల ఆకలికేకలు
కొంతమేర చల్లారుస్తారని ఆశిస్తూ
తప్పులు వుంటే మన్నిస్తారని ఆశిస్తూ



- మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ, చరవాణి 9347042218

# హిందువులపై దాడులు ఆపకపోతే ప్రపంచ పటంలో బంగ్లాదేశ్ చిత్రపటం మారిపోతుంది

### విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ హెచ్చరిక

**భువనగిరి, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం:విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా భువనగిరి పాత బస్టాండ్ నుంచి జగదేవపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ 1971లో పాకిస్థాన్ చేతిలో దాడులకు గురవుతున్న సమయంలో భారతదేశం బాంగ్లాదేశ్ కు స్వాతంత్రం ఇప్పించిందని అటువంటివారు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టుగా వ్యవహరిస్తున్నారని దీనికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రపంచ పటంలో బంగ్లాదేశ్ రూపురేఖలు త్వరలోనే మారుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గీస ఆనంద్, ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్ ఉపాధ్యక్షులు సుక్కల శ్రీశైలం యాదవ్,మాతృ శక్తి జిల్లా అధ్యక్షురాలు అరుణ జ్యోతి,కోశాధికారి చామ రవీందర్ సహకార కార్యదర్శి గారిశే శేఖర్ లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేర్ వేణు,ఆకుల అనిల్ పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్. వల్లబోజు సతీష్ రెడ్డబోయిన బాలరాజు బజరంగ్దళ్ మేకల భాను పొన్నాల వినయ్ అవినాష్ మయూర్ దుర్గా వాహిని ప్రణీత సంధ్య శ్రీంజన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, పోతంశెట్టి రవీందర్ నర్ల నర్సింగరావు పడమటి జగన్మోహన్ రెడ్డి చంద మహేందర్ గుప్తా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ పట్టణ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం గణేష్ ఉత్సవ సమితి రత్నపురం శ్రీశైలం మరియు ముఖ్య కార్యకర్తలు హిందుత్వవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ఫోన్ అక్రమ ట్యాపింగ్‌లో.. రాజకీయ కోణంపై సిట్ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు (సెఫాలజిస్ట్) ఆరా మస్తాన్‌ను మరోసారి విచారించింది. గతంలో ఒకసారి మస్తాన్ వాంగ్మూలాన్ని సిట్ నమోదు చేసింది.శుక్రవారం మరోసారి ఆయనను విచారణకు పిలిచి రెండు గంటలపాటు ప్రశ్నించింది. ఫోన్ అక్రమ ట్యాపింగ్ 2023 నవంబరులోనే కాకుండా అంతకు ముందు నుంచే జరిగిందన్న విషయాన్ని నిర్ధారించుకోవడానికి సిట్ అధికారులు మస్తాన్‌ను విచారించారు. వాస్తవానికి ప్రస్తుత సిట్ వద్ద 2023 నవంబరు నెలలో జరిగిన ట్యాపింగ్ వివరాలు మాత్రమే సాక్ష్యాధారాలతో ఉన్నాయని సమాచారం. అంతకు చాలాకాలం ముందునుంచే ట్యాపింగ్ జరిగిందన్నదానిపై ఆధారాల కోసం గతంలో తమ ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించిన వారిని మరోసారి ప్రశ్నించాలని సిట్ భావిస్తోంది. అందులో భాగంగానే ఆరా మస్తాన్ గతంలో ఇచ్చిన వాంగ్మూలంపై మరోసారి ప్రశ్నించినట్లు సమాచారం. కాగా, గత రెండువారాలుగా సిట్ కస్టడీలో ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం తెల్లవారుజామున వైద్య పరీక్షల అనంతరం సిట్ అ?ధికారులు వదిలిపెట్టారు. సిట్ కార్యాలయం నుంచి కుమారుడితో కలిసి ఆయన ఇంటికి వెళ్లిపోయారు.

### పాత ప్రశ్నలే అడిగారు: ఆరా మస్తాన్

సిట్ అధికారులు గతంలో అడిగిన ప్రశ్నలనే మళ్లీ అడిగారని విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాకు తెలిపారు. 2020 నుంచి తన ఫోన్ ట్యాప్ చేస్తున్నట్లు అనుమానంగా ఉందన్న విషయాన్ని సిట్‌కు వెల్లడించినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ నేత ఈటల రాజేందర్, కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో గతంలో తాను ఫోన్‌లో మాట్లాడిన మాటలను ప్రభాకర్‌రావు బృందం అక్రమంగా రికార్డు చేసిందని సిట్ అధికారులకు ఆరా మస్తాన్ మరోసారి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. సాక్ష్యాధారాలను ప్రభాకర్‌రావు బృందం నాశనం చేయడంతో అప్పట్లో ఆరోపణలు చేసిన వారందర్నీ మళ్లీ విచారించాలని సిట్ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. తన భర్త అనిల్‌కుమార్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఇటీవల ఆరోపించిన నేపథ్యంలో ఆయనను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశాలు కన్పిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కొందరు ముఖ్య నేతల ఫోన్లను కూడా ప్రభాకర్‌రావు బృందం ట్యాప్ చేసిందని గుర్తించిన సిట్ అధికారులు.. వారిని వాంగ్మూలాలు కూడా నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

### ప్రభాకర్‌రావు పదవీకాలం పొడిగింపుపైనా దృష్టి..

ప్రభాకర్‌రావు ఎస్ఐబీ చీఫ్‌గా రిటైర్ అయినప్పటికీ ఆయనను ఓఎస్‌డీ పోస్టులో నియమించడానికి సంబంధించిన నోట్‌ఫైల్ తయారీ నుంచి అప్రూవల్ వరకు జరిగిన కరస్పాండెన్స్‌ను సిట్ అధికారులు సేకరించారు. మాజీ అధికారికి అత్యంత ముఖ్యమైన ఇంటెలిజెన్స్ బాధ్యతలను ఎందుకు అప్పగించారు? ఇలా చేయమని మీకు ఆదేశాలు ఇచ్చింది ఎవరు? ఇది తప్పు అన్న విషయాన్ని నాటి ప్రభుత్వ పెద్దలకు చెప్పలేదా? అనే విషయాలను ఈ ఉత్తర్వులపై ప్రపోజల్ నుంచి ఆర్డర్ వరకు సంతకాలు పెట్టిన నాటి డీజీపీ, హోంశాఖ కార్యదర్శిని సిట్ అధికారులు ప్రశ్నించడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రశ్నలు సిద్ధమయ్యాయని.. ఒకటి రెండు రోజుల్లో వారిని సిట్ ప్రశ్నించవచ్చని తెలిసింది. ఇప్పటివరకు విచారణలో ప్రభాకర్‌రావు వెల్లడించిన అంశాల ఆధారంగా నాటి ప్రభుత్వ పెద్దలకు నోటీసులు ఇవ్వడంతోపాటు సీఎంవోలో కీలకపాత్ర పోషించిన కొంతమంది అధికారులను సిట్ అధికారులు ప్రశ్నించవచ్చని సమాచారం.

# మూడేళ్లలో గ్లోబల్ సిటీ!

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడుల సమీకరణ. కంపెనీలు, పరిశ్రమలు వస్తే పెట్టుబడులు వస్తాయి. ఉపాధి పెరుగుతుంది. వ్యాపారం, వాణిజ్యంతో అభివృద్ధి శరవేగంగా దూసుకెళుతుంది. తద్వారా ప్రభుత్వానికీ ఆదాయం పెరుగుతుంది.

జాప్యం లేకుండా ఇవన్నీ జరగాలంటే పెట్టుబడులు రావాలి. అందుకే, సుదీర్ఘ కాలంగా పరిశ్రమల శాఖలో పని చేసిన అనుభవం.. ఐటీ విభాగంపై పట్టు ఉన్న నేపథ్యంలో ప్రపంచ స్థాయి స్మార్ట్ సిటీగా కోర్ అర్బన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు జయేశ్ సేవలను వినియోగించుకునేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇక, ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్ మధ్య ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలను ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే, ఓఆర్ఆర్ అవతల హిల్ట్ పాలసీని సమర్థంగా అమలు చేయాల్సి ఉంది. అందుకే, పరిశ్రమల శాఖలో సుదీర్ఘ అనుభవం ఉన్న అధికారి కావాలనే ఉద్దేశంతో జయేశ్ రంజన్‌ను ఎంపిక చేసిందని వివరించాయి. ఇక, పట్టణాభివృద్ధికి సంబంధించి కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా నిధులు తీసుకురావాలంటే ముఖ్య కార్యదర్శి, ఆపై స్థాయి అధికారి ఉండాల్సిందేనని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు. కార్యదర్శి హోదాలో ఉన్న అధికారిని నోడల్ అధికారిగా కేంద్రం గుర్తించదని, అందుకు సీనియర్ అధికారి అవసరమున్నందున జయేశ్ రంజన్‌ను నియమించినట్లు చెబుతున్నారు.

### అన్నింటికి ఇదే కేంద్ర బిందువు

కేవలం పాలనాపరమైన నిర్ణయాలే కాకుండా విధాన రూపకల్పన, బడ్జెట్ కేటాయింపులు, నగరాభివృద్ధి వ్యూహాల అమలు, అధికార యంత్రాంగంపై నియంత్రణకు కేంద్ర బిందువుగా మెట్రోపాలిటన్, పట్టణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పని చేయాల్సి ఉంటుంది. ఈ స్థాయి అధికారి ఉంటే నేరుగా మంత్రివర్గానికి, సీఎంకు జవాబుదారిగా ఉంటారు.

తద్వారా పాలనాపరమైన నిర్ణయాల్లో జాప్యం తగ్గే అవకాశం ఉంటుంది. పట్టణ విధానాల రూపకల్పన, నగర విస్తరణ, మాస్టర్ ప్లాన్ తయారీ, జోనల్ అభివృద్ధి ప్రణాళికల ఆమోదం, నిధుల వినియోగం తదితరాలను నేరు గా పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. అలాగే, ప్రైవేటు డెవలపర్లకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయానికి ఈ పోస్టు కీలకం కానుందనే ప్రచారం కూడా ఉంది. భారీ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తీసుకునేందుకు, ఫ్లై ఓవర్లు, డ్రైనేజ్ ప్రాజెక్టులు, భూగర్భ విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటు, స్మార్ట్ సిటీ పనులకు పాలనా పరమైన ఆదేశాల్లో జాప్యం ఉండదనే వాదన కూడా ఉంది. పీపీపీ నమూనా ప్రాజెక్టులు, రియల్ ఎస్టేట్, పట్టణ మౌలిక వసతుల కల్పనలో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని, డిజిటలైజేషన్, ఆన్‌లైన్ అనుమతులు వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని చెబుతున్నారు. జీవోలు, ఉత్తర్వుల జారీకి, పురపాలక చట్టాల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు, అధికారుల నియామకాలు, శాఖాపరమైన అన్ని అంశాల్లో సత్వరమే నిర్ణయాలు తీసుకునేందుకు ఒక కమాండర్‌లా పని చేయాల్సి ఉంటుందని, అందుకే సర్కారు జయేశ్‌ను ఎంపిక చేసుకుందని పురపాలక శాఖ అధికారులు భావిస్తున్నారు.

## నీటి పారుదల ప్రాజెక్టులపై రేపు సీఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలో రెండేళ్లుగా ప్రాజెక్టులకు చేసిన కేటాయింపులు, పనులపై కూడా చర్చించనున్నారు. ప్రధానంగా పాలమూరు–రంగారెడ్డితో పాటు కృష్ణా బేసిన్‌లోని వివిధ ప్రాజెక్టుల పనులను ఏ విధంగా చేపట్టారు? రీడిజైనింగ్ వల్ల పనుల్లో జరిగిన జాప్యం, ఏ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంత కాలం పాటు ఆలస్యమయ్యాయి? తదితర వివరాలపై సీఎం రేవంత్ అధికారులను ఆరా తీయనున్నారు. 29నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, జనవరి 1న మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. 2014–23 మధ్యకాలంలో జరిగిన పరిణామాలను వివరించనున్నారు. దీనికి సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు.



## శాసనసభ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తిరుపతి

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించారు. అనంతరం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ని కార్యదర్శి తిరుపతి, మండలి కార్యదర్శి నరసింహా చార్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. కాగా మండలి కార్యదర్శిగా వి.నరసింహా చార్యులు కొనసాగనున్నారు.

## యూపీలోని బడుల్లో ప్రతిరోజూ పత్రికా పఠనం

**లక్నో, డిసెంబర్ 26:** విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచడంతో పాటు సామాజిక స్పృహను పెంపొందించేందుకు యూపీ విద్యాశాఖ కీలకనిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాల అసెంబ్లీలో వార్తాపత్రిక పఠనాన్ని తప్పనిసరి చేస్తూ విద్యాశాఖ అదనపు కార్యదర్శి పార్థసారథి సేన్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం ప్రార్థనా సమయంలో కనీసం 10నిమిషాలు వార్తాపత్రిక పఠనం కోసం కేటాయించాలి. జాతీయ, అంతర్జాతీయ, క్రీడా వార్తలతో పాటు ప్రధాన సంపాదకీయాలను వంతుల వారీగా చదివి వినిపించాలి. పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకు.. విద్యార్థులే స్కూల్ మ్యాగజైన్లు ప్రచురించేలా ప్రోత్సహించడంతో పాటు పత్రికల్లో వచ్చిన అంశాలపై ఎడిటోరియల్ రచనలు, బృందచర్చలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.







# నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండలం మాణిక్యమ్మ గూడ, పులిమక్త,నాగిరెడ్డి పల్లి గ్రామాలలో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులతో సహా వార్డు సభ్యులుగా గెలిపించిన గ్రామ ప్రజలను నేరుగా కలువడాని వస్తున్నా మీకోసం అంటూ గ్రామాలకు తరలివచ్చిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితాఇంద్రారెడ్డి ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ఇచ్చిన ధర్యం ప్రేమ అభిమానం జన్మలో మరిచి పోలేనని. ప్రజలు నాకు ఇచ్చిన ఈ అధికారంతో ఈ ప్రాంత అభివృద్ధి కొరకై ఎక్కడినుండైన నిధులు తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని.సర్పంచ్ అంటే ప్రజల తలలో నాలుకలా ఉండాలని ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని అప్పుడే ప్రజలు మనల్ని విశ్వాశిస్తారన్నారు.కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే 2 వేల పిన్షన్ ఇస్తుండు నేను వస్తే ఒక్కొక్కరికి 4 వేల చొప్పున అవ్వకు తాతకు ఇద్దరికీ ఇస్తా అన్నాడు.మహిళలకు 2 వేల 500 వందలు ఇస్తా అన్నాడు. అడబిడ్డలు యూరియా బస్తాల కోసం చంటి పిల్లలను తీసుకొచ్చి రోడ్డు మీద పాలు ఇచ్చే దుస్థితికి తెచ్చారు.

కేసీఆర్ హయంలో ఆటో వాళ్లకు డబ్బులిచ్చి పంపిస్తే వాళ్ళే యూరియా బస్తాలు తెచ్చి ఇచ్చేవారన్నారు. కృష్ణా జలలో 98 టీఎంసీ ల నీళ్ల వాటా మనకు రావాల్సి ఉండగా, అవగాహన లేమితో 48 టీఎంసీ ల నీళ్లు సరిపోతాయని లేక రాసిన రేవంత్ సర్కార్.బస్సుల్లో భార్యకు ఉచితం భర్తకు రెండింతల చార్జీ పెంచారని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై నిప్పులుచెరిగారు. ఈకార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ తాజా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## వెంనరేందర్ రెడ్డిను కలిసిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత

సికింద్రాబాద్, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు వెంనరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా శుక్రవారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అదేవిధంగా మరి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను

## ఉచిత మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య): వీరబద్రీయ కుల సంఘం ఆధ్వర్యంలో పార్సీగుట్ట వీరబద్రీయ సంఘం భవనం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ ను కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ప్రారంభించారు ఈ క్యాంపులో షుగర్,ఆర్థో కన్సల్టేషన్,ఎత్తు బరువు,బిపి,ఇసిజి,




దంత & కంటి పరీక్షలు, ఇఎన్‌టి జనరల్ ఫిజిషియన్ వంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వీరబద్రీయ కుల సంఘం సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి శంకర్,డాక్టర్ నేహా,సిబ్బంది వీరబద్రీయ కుల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి బాబూరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లూరి సునీల్ కుమార్,జనరల్ సెక్రటరీ మహంకాళి రమేష్, మల్లూరి అనిల్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మాడిశెట్టి గణేష్‌ను సన్మానించిన గ్రేటర్ హైదరాబాద్ పెరిక కుల సంఘం ఫౌండర్ మాడిశెట్టి శ్రీధర్



సికింద్రాబాద్, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య): ఈ నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం 01వార్డు అభ్యర్థి మాడిశెట్టి గణేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిపొందిన సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఫౌండర్ మాడిశెట్టి శ్రీధర్ కలిసి ఆయనను ఘనంగా శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాడిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మరి ఇంకా ఎన్నో ఇలాంటి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూ కుల దైవం శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రేమావతి పేట్‌లో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ నూతన సీఐ ముత్తు యాదవ్

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రేమావతి పేట్ గ్రామంలోని బెతేస్తా ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ నూతన





సీఐగా బాధ్యతలు స్వీకరించిన ముత్తు యాదవ్, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. జై భీమ్ జై రామ్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, చర్చి పెద్దలు గోల్కొండ శంకరయ్య, తంగడిపల్లి భాస్కర్, సునిగంటి యాదయ్య, కవ్వగూడెం హరినాథ్ ఆహ్వానం మేరకు సీఐ చర్చిలో క్రిస్టమస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తంగడిపల్లి మోజెస్, బండ్లగూడెం బెంజమేన్, గోల్కొండ రాములు, సత్యనందం, గోల్కొండ లేవిరాజ్, గోల్కొండ ఉపేందర్, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్, బండ్లగూడెం మోజెస్, పుష్పరాజ్, ఎడ్లకాడి అనిల్ కుమార్, రాకేష్, బెన్నీ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ జోన్ ఏర్పాటు వెనుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కీలక పాత్ర

### సీఎం రేవంత్ స్పందనతో శంషాబాద్‌కు జోన్ హోదా - ఎమ్మెల్యే ఉండటం మా అదృష్టం : శంషాబాద్ ప్రజాప్రతినిధులు

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య): శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించడంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన కృషి ఎనలేనిదని శంషాబాద్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్‌ను జోన్‌గా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం దుర్గానగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శంషాబాద్ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రకాష్ గౌడ్ ఉండడం తమ అదృష్టమని అన్నారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. శంషాబాద్‌ను జోన్‌గా ప్రకటించాలని స్థానికులు కోరిన వెంటనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ హాల్లో తన వాయిస్‌ను బలంగా వినిపించి, ముఖ్యమంత్రికి విషయం వివరించి సాధించారని తెలిపారు. ఈ కృషికి శంషాబాద్ ప్రజానికం ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. తన విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంషాబాద్‌ను జోన్‌గా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో శంషాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - బీఆర్‌ఎస్ స్థానిక నాయకుల ఆగ్రహం

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య): భారతదేశంలోనే అతి పెద్ద నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా పక్కనపెట్టి ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలు, 51 గ్రామ పంచాయితీలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ప్రభుత్వం ప్రాథమిక జి.ఓ. నెం.264ను విడుదల చేసింది. అయితే ఈ కీలక నిర్ణయానికి ముందు స్థానిక ప్రజల అభిప్రాయ సేకరణ నిర్వహించకపోవడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. తర్వాత నామమాత్రంగా అభ్యంతరాలు కోరగా మొత్తం 5,935 అభ్యంతరాలు వచ్చాయి.

అయితే సరైన కారణాలు చూప కుండా 4,891 అభ్యంతరాలను తిరస్కరించడం సరికాదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మిగిలిన 1,044 అభ్యంతరాలను మాత్రమే ఆమోదించినట్లు ప్రభుత్వం ప్రకటించినా, అవి కూడా కేవలం ఆచరణకు పనికిరాని రూపంలోనే ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఈ ప్రక్రియ అంతా ఏకపక్ష నిర్ణయాలతో, ఎవరి మాటకూ విలువ ఇవ్వకుండా సాగిందని బీఆర్‌ఎస్ స్థానిక నాయకులు మండిపడుతున్నారు. ముఖ్యంగా, రెండు డివిజన్లను మూడు లేదా నాలుగు డివిజన్లుగా చేయగలమని గొప్పలు చెప్పిన అధికార పార్టీ స్థానిక నాయకులు చివరికి ఏమీ సాధించలేక వెనక్కి తగ్గడం వారి సత్తాను బహిర్గతం చేస్తోందని విమర్శించారు.



అన్ని అభ్యంతరాలను తుంగలో తొక్కి, విమర్శలను పట్టించుకోకుండా ప్రభుత్వం ఫైనల్ జి.ఓ. ఎం.ఎస్. నెం.292ను విడుదల చేయడం దారుణమని ప్రజలతో పాటు భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) స్థానిక నాయకులు తీవ్రంగా ఖండించారు.

ఈ నిర్ణయం నిర్దాక్షిణ్య పాలనకు నిదర్శనమని వారు ఆరోపించారు. ఈ నిర్ణయంతో హైదరాబాద్‌ను మూడు ముక్కలుగా విభజిస్తూ, స్థానికంగా ఈ ప్రాంతాన్ని గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్గా మార్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నార్సింగి సర్కిల్లో 127 డివిజన్ – మణికొండ,128 డివిజన్ – నెక్నంపూర్.ప్రజలు ఇకపై పురజనులుగా వ్యవహరించబడతారని ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, దస్తగిర్, శ్రీధర్, సుమనళిని, నరేష్, నగేష్, మోహిసిన్, జహంగీర్, నసీర్, జమీర్, సంపత్, రాజ్ కుమార్, అజ్జు, బిందు, రేఖ, దేవి ప్రియ తదితరులు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.






# గంజాయి నిర్మూలనకు క్రీడలే ఆయుధం

### - అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ సెమీఫైనల్‌లో సామాజిక సందేశం - కోరుట్లలో యువతకు స్పష్టమైన హెచ్చరిక

కోరుట్ల డిసెంబర్ 26:( వార్తా వేదిక సూర్య): కోరుట్ల పట్టణంలో యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుతూ, క్రీడల వైపు మళ్లించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ సెమీఫైనల్ మ్యాచ్ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ మ్యాచ్ కేవలం క్రీడా పోటీలకే పరిమితం కాకుండా, గంజాయి నిర్మూలన, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించే వేదికగా మారింది. ముఖ్య అతిథులుగా రాజకీయ, మీడియా ప్రముఖులు ఈ సెమీఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు వసీం,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్, ప్రజా జ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ,సీనియర్ రిపోర్టర్ మిర్జా ముక్రం బైగ్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసి, మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, కోరుట్ల పట్టణంలో మొట్టమొదటిసారిగా గంజాయి నిర్మూలన లక్ష్యంగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతను గంజాయి, బీడీ, గుట్కా, సిగరెట్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలనే స్పష్టమైన లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించడాన్ని కొనియాడారు. యువత జీవితాన్ని నాశనం చేస్తున్న గంజాయి, గుట్కా, సిగరెట్ లాంటి మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలి. ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు క్రీడలే సరైన మార్గం అని వారు స్పష్టం చేశారు.

క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి టోర్నమెంట్‌లు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో వేరే రాష్ట్రాలకు చెందిన జట్లు, క్రీడాకారులు పాల్గొనడం ఎంతో సంతోషకరమని ముఖ్య అతిథులు తెలిపారు. దీని ద్వారా కోరుట్ల పట్టణానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభిస్తోందని, స్థానిక యువతకు మరింత ఉత్సాహం, ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. యువతను చెడు అలవాట్ల నుంచి దూరం చేసి, క్రీడల ద్వారా ఉత్తమ మార్గంలో నడిపించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న అజార్ భాయ్ ను ప్రత్యేకంగా అభినందించారు. స్వంత ఖర్చులతో, సామాజిక బాధ్యతతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయం అన్నారు.

క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీని క్రమబద్ధంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించి, యువతను క్రీడల వైపు మరింతగా ఆకర్షించాలని కోరారు. సమాజానికి స్పష్టమైన సందేశం అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ద్వారా మత్తు పదార్థాలకు దూరం క్రీడలే జీవితం అనే సందేశం కోరుట్ల పట్టణం అంతటా బలంగా వినిపించిందని పలువురు అభిప్రాయపడ్డారు. యువత, క్రీడాకారులు ఈ సందేశాన్ని జీవితంలో అమలు చేయాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు.

## హిందువులపై దాడులు..
# మానవ హక్కుల హననం..

### - టీపీసీసీ నేత పార్వతల రాజేందర్



మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య): బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న వరుస దాడులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆర్గనైజింగ్ కార్యదర్శి పార్వతల రాజేందర్ తీవ్రంగా ఖండించారు..ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌లో హిందువులను లక్ష్యంగా చేసుకుని రాడికల్, అతి వాద గుంపులు జరుపుతున్న దాడులు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రార్థనా స్థలాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు, మానవ హక్కులకు విరుద్ధమని అన్నారు. శాంతియుతంగా జీవిస్తున్న హిందూ మైనారిటీల భద్రతను కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా బంగ్లాదేశ్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వెంటనే పరిస్థితిని సమీక్షించి, హిందువులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించడంతో పాటు, దాడులకు పాల్పడిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని, ప్రాంతీయ శాంతి భద్రతలకు కూడా ముప్పుగా మారుతున్నాయని హెచ్చరించారు. బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, వారికి భద్రతా భరోసా కల్పించాలని కోరారు. అలాగే, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు మరియు ప్రపంచ దేశాలు ఈ అంశంపై స్పందించి, బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీల హక్కుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని పార్వతల రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించుట కోసం..
# ఎన్నో త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ

**సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ**




**రామన్నపేట, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిపిఐ పార్టీ ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో డిసెంబర్ 26, 1925న ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు సిపిఐ పార్టీ ప్రజల అవసరాలకు అనుగుణంగా, ప్రజా సమస్యల పరిష్కారమే నినాదంగా, ఎందరో నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారని, కొందరు తమ ప్రాణాలను సైతం అర్పించారని, రాజకీయాలంటే ఎమ్మెల్యే ,ఎంపీ పదవులు కాదు. ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం కాదు .ప్రజా సేవ చేయడం, ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం ప్రజల అవసరాలను తీర్చడమే నిజమైన రాజకీయమని నిరూపించినటువంటి పార్టీ సిపిఐ అని దానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని, నల్గొండ జిల్లాలో సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి,కట్కూరి రామచంద్రా రెడ్డి, బొమ్మగాని ధర్మ భిక్షం, గుర్రం యాదగిరి రెడ్డి , ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా రికార్డు మెజారిటీలతో గెలిచి కూడా తమ ఆస్తులను,జీవితాలను త్యాగం చేశారు తప్ప ఎవరు కూడా ఆస్తులను కూడ పెట్టుకోలేదని రామన్నపేటలో బడుగు వెంకటయ్య, ఎర్ర అర్జున్ సిపిఐ పార్టీకి ఎనలేని సేవలు చేశారని నేడు వారి అడుగు జాడల్లోనే సిపిఐ పార్టీ వారసులంగా ప్రజల మధ్య ఉంటున్నామని అన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని చూసి దేశమంతా గర్వపడుతుందని నిరుపేదలు లేని రాష్ట్రంగా వారు చేసిన కృషిని అందరూ అభినందిస్తున్నారని,నేడు దేశమంతా కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని నిజమైన రాజకీయాలంటే కమ్యూనిస్టులదే అని అందరికీ అర్థం అవుతుందని, సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జనవరి 18న జరిగే భారీ బహిరంగ సభను పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ రామన్నపేట పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, భారతమ్మ, గంగాపురం వెంకటయ్య వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం యాదయ్య, కళ్లెం యాదగిరి, సంగిశెట్టి పాండు, ఊట్కూరు కృష్ణ, ఐలాపురం నరసింహ, రచ్చ దయాకర్, పర్షా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంట్‌లో అమిత్ షా మాట్లాడిన
# టీవీలో ప్రసంగాన్ని వీక్షించిన భాజపా నాయకులు

**మోత్కూరు, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ అక్రమ వలసదారులు దేశద్రోహుల పక్షంగా నిలచడమే కాకుండా దేశ ఎన్నికల సంస్కరణలను ఓటు చోరీగా ప్రచారం చేస్తూ...విదేశీ పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరి డిసెంబర్ 10న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎండగట్టారని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి అన్నారు. డిసెంబర్ 10న పార్లమెంట్ లో అమిత్ షా మాట్లాడిన ప్రత్యక్ష ప్రసారాన్ని. స్థానిక బిజెపి నాయకులతో కలిసి శుక్రవారం నాడు మోత్కూరు పట్టణంలోని భాజపా రాష్ట్ర నాయకుడు కొణతం నాగార్జున రెడ్డి ఇంట్లో టీవీల ద్వారా వీక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పక్క దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి అక్రమంగా వలసదారుల ద్వారా అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ. పగటి కలలు కంటుంది గాని బా.జ.పా దానిని దారి దాపుల్లో రానివ్వదని అమిత్ షా పేర్కొన్నట్లు చెప్పారు.

దేశం కోసం వలసవాదులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సర్‌ను తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ దేశ ద్రోహుల పక్షాన నిలబడంపై పార్లమెంట్‌లో అమిత్ షా ప్రతిపక్ష నాయకులకు చురుక అంటించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ ,ఆరే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అన్నేపు సత్యనారాయణ, చేకూరి మల్లేష్ కార్యదర్శి ముత్తినేని తిరుమలేష్ తీగల శ్రీధర్ గౌడ్ కోశాధికారి, మాద సోమేశ్వరి, స్థానిక నాయకులు సజ్జనం మనోహార్ వనం రేణుక నల్లమాసిరెడ్డి కొణ తం మహేందర్ రెడ్డి , కొణతం శశికళ, దామరోజు నర్మద, మూల సంధ్య ,ఎల్ల లలిత తదితరులు పాల్గొన్నారు.

# గౌరిగే నరసింహకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎంపీటీసీ 1 మాజీ ఎంపీటీసీ గౌరిగే నరసింహ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి నివాసం వద్దకు వెళ్లి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. నరసన్న కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం కల్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,బద్దుల రమేష్, ఎస్.కె చాంద్ ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి ,జడ సంతోష్ , మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బత్తుల వెంకన్న, కూనూరు ముత్తయ్య, నాయకులు కాటేపల్లి యాదయ్య, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ, నల్ల సైదులు, బాసాని రాజు, ఎండి మోసబ్, సుర్వి సత్తయ్య ,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.





# మల్యాల పంచాయతీ పోరులో నారీ గర్జన

**కోరుట్ల, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** నూతన సర్పంచ్, పాలకవర్గం కృషితో గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. మల్యాల మండల సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన బోట్ల జయ ప్రసాద్ లను శుక్రవారం ఆయన నివాసంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ కలిశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శికారి గోపికృష్ణ మాట్లాడుతూ కోరుట్ల ఆడపడుచు మల్యాల లో సర్పంచ్‌గా ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించడం హర్షణీయమని అన్నారు. మహిళలు రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండడం గొప్ప విజయమని కొనియాడారు. బిసిలు అందరు విభిన్న రంగాల్లో తమ నైపుణ్యాలను మెళకువలను చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ మల్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గంగాదర్ కొక్కుల సుధాకర్ వెగ్యారపు అనిల్ కుమార్ బి సి యువజన సంఘం సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సర్పంచ్‌గా ప్రభంజనం**

**సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి బాటలు వేయాలి**

**మల్యాల సర్పంచ్ జయప్రసాద్‌లను సన్మానించిన రాష్ట్ర బిసి యువజన సంఘం కార్యదర్శి శికారి గోపికృష్ణ**






# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్

**కోరుట్ల, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** జగిత్యాలలో శుక్రవారం రోజున ఇందిరా భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్

# మామిళ్ళగూడెంలో వీధి దీపాల ఏర్పాటు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామంలోని మామిళ్లగూడెం వార్డులో వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నిర్వహించారు .సందర్భంగా సర్పంచ్ మోటే బాలకృష్ణ యాదవ్, ఉప సర్పంచ్ వర్గాల భానుచందర్ గౌడ్



ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గ్రామ పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండిలైట్ జడల రాజు, నాయకులు ఏనుగు కొండల్ రెడ్డి, జడల అంజయ్య, పెద్ద పోయిన రామకృష్ణ, దయాకర్, ప్రభాకర్, వెంకటేష్ ,గోపాల్ తదితరులు ఉన్నారు.

# కృషివలుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
# అనుకున్నది సాధించారు

**రాజేంద్రనగర్ - శంషాబాద్ కొత్త జోన్ల ఏర్పాటుపై హర్షం**

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి ఆశీస్సులతో, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిరంతరం చేసిన కృషి ఫలించింది. నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం, పరిపాలనా వికేంద్రీకరణ లక్ష్యంగా ఆయన ప్రతిపాదించిన రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ కొత్త జోన్ల ఏర్పాటు ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజల చెంతకు పాలనను చేర్చాలనే లక్ష్యంతో మేము చేసిన విన్నపాన్ని మన్నించి, రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా ప్రకటించిన ముఖ్యమంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు.



గత కొంతకాలంగా ఈ జోన్ల ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యే గారు ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు జరిపారని చెప్పారు. కొత్త జోన్ల ఏర్పాటుతో పరిపాలనలో వేగం పెరుగుతుందని, పౌర సేవలు మరింత త్వరితగతిన, పారదర్శకంగా ప్రజలకు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతున్న రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ ప్రాంతాలకు ఈ కొత్త జోన్లు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ అనుకున్నది సాధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు హర్షాతిరేకాలతో అభినందించారు.

# సుద్దాల సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్‌కి
# స్నేహితుల ఆత్మీయ సన్మానం

**గుండాల, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన గడ్డమీది మహోదయ్ గౌడ్ కి ఇటీవల సుద్దాల గ్రామానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల. ఆ స్నేహితులు మహోదయ్ గౌడ్ ను శుక్రవారం నాడు భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ దగ్గర శాలువా,, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు గూడ ఉపేందర్ క్రాంతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.








# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక...

**మోత్కూరు, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
ఉమ్మడి నల్లగొండ జిల్లా 69వ స్కూల్ గేమ్స్ అండర్19 జూడో పోటీలను శుక్రవారం నాడు స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ఈ పోటీలకు 3 జిల్లాల నుండి సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలను జూడో వ్యవస్థాపక అధ్యక్షులు పి.బాలరాజు పాల్గొని జూడో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూడో నేర్చుకోవడం వలన శారీరకంగా ఫిట్నెస్ ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని క్రీడాలలో పాల్గొనా లని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి ఈ ప్రాంతానికి పేరు తేవాలని సూచించారు. ప్రధాన ఈ జూడో పోటీలకు అమ్మాయిలు ఎక్కువగా పాల్గొని ముందుకు సాగితే భవిష్యత్.లో ఉన్నత స్థాయికి ఎదగవచ్చునని అన్నారు. ఈ క్రీడలలో భాగంగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని,దానికి తగ్గట్టుగా తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో గెలిచిన విద్యార్థులు 36 కేజీల విభాగంలో ఎస్. శ్రీజ కే.జీ.బీ.వి ( మోత్కూరు) 40 కేజీల విభాగంలో కేజీబీవీ (అడ్డగూడూరు) 44 కేజీల విభాగంలో కె సిరి చందన ప్రభుత్వ జూనియర్ కళాశాల (మోత్కూరు) 48 కేజీల విభాగంలో కే సిరి. కేజీ బేబీ (మోత్కూరు) 52 కేజీల విభాగంలో డి.సహస్ర (మోత్కూరు) 57 కేజీల విభాగంలో సి.హెచ్. అస్మిత కేజీబీవీ (అడ్డగూడూరు) 63 కేజీల విభాగంలో పి మేఘన కేజీబీవీ (అడ్డగూడూరు) 70 కేజీల విభాగంలో టి.రుచిత కేజీబీవీ (మోత్కూరు) ప్లస్ 70 కేజీలు విహాసిని (మోత్కూరు)

అబ్బాయిల విభాగంలో 50 కేజీల విభాగంలో డి .అభిషేక్, 60కేజీల విభాగంలో మనీ సాత్విక్, 66 కేజీల విభాగంలో కే సాయిరాం 73 కేజీల విభాగంలో ,ఉపేందర్ 81 కేజీల విభాగంలో కే శ్రీ విజ్ఞాన్ ప్రథమ స్థానం సాధించారు

అదేవిధంగా 48 కేజీల విభాగంలో బి వైష్ణవి ద్వితీయ స్థానం 52 కేజీల విభాగంలో కే భానుశ్రీ ద్వితీయ స్థానం 57 కేజీల విభాగంలో ద్వితీయ స్థానం 44 కేజీల విభాగంలో ఆర్.హారిక ద్వితీయ స్థానం 63 కేజీల విభాగంలో అంజలి ద్వితీయ స్థానం సాధించాలని మండల జూడో కోచ్ అన్నెపు వెంకట్ చెప్పారు.. ప్రథమ స్థానం గెలుపొందిన ఈనెల 28 29 30 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొంటారని వెంకట్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను స్కూల్ గేమ్స్ సెక్రటరీ ప్రసాద్ ,మోత్కూరు ఎం.ఈ ఓ .తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు అవిశెట్టి అవిలిమల్లు, బీసీ సంఘం నాయకులు పోచం సోమయ్య, అంబేద్కర్ యువజన సంఘం మెంట నగేష్, పి.ఈ..టీ.లు జి జ్ఞాన సుందరి, పి శ్వేత, స్థానిక జూడో ఇన్స్పెక్టర్ కనుక రాజు, చొల్లేటి నరేష్, పోచం మచ్చేందర్ పుల్కరపు నిఖిల్ , ఊర మత్స్య గిరి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తా..

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**మోత్కూరు, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని ముషిపట్ల,, దత్తప్పగూడెం, పొడిచేడు, సదర్శాపురం గ్రామాలలో ఇటీవల స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులు హైదరాబాద్‌లోని అంబర్‌మెట్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ మోత్కూరు మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిట్ట సైదులు (పొడిచేడు, సర్పంచ్) పైళ్ల నర్సిరెడ్డి ( ముషీపట్ల ,సర్పంచ్) గుండు యాదగిరి (దత్తప్పగూడెం సర్పంచ్) మునుకుంట్ల నీల కంఠం (సదర్శాపురం సర్పంచ్)లతో పాటు జిల్లా కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మోత్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, అడ్వకేట్ పద్రిపాటి యుగేందర్, ఏ.పీ.ఐ.డి.సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, తీగల నర్సింహ్మా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి. సమీరుద్దీన్, యూత్ కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, ఎన్ .ఎస్. యు.ఐ. రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, మండల నాయకులు పంతుల మహేష్,గొట్టే వెంకన్న, ఏలుగు యాదగిరి, సాజిద్,బండ లింగయ్య, ,బండ సోమయ్య, మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పక్కనే ట్రాన్స్‌ఫార్మర్...
# ప్రమాదం పొంచి ఉంది పట్టించుకోండి..

**విద్యుత్ అధికారులకు ప్రజల వేడుకలు**



**మోత్కూరు, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. రహదారిని ఆనుకొని పాత ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకై కాంక్రీట్ దిమ్మను నిర్మిం చడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. కనీస భద్రతా నిబంధనలు పాటించకుండా, వాహనాల రాకపోకలు ప్రతి నిత్యం జరిగే ప్రధాన రహదారి అంచునే ఈ నిర్మాణం చేపట్టడం అధికారుల బాధ్యతా రాహిత్యానికి నిదర్శనంగా మారిందని వాహనదారులు మండిపడు తున్నారు. రహదారికి ఆనుకొని దిమ్మెను నిర్మించడంతో ప్రమాదా లను ఆహ్వానిస్తున్నట్లు ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రాత్రి వేళలల్లో, ఎదురుగా వచ్చే వాహన వెలుతురుకు రోడ్డు స్పష్టంగా కనిపించక రోడ్డు కిందికి దిగే ప్రయత్నం చేసిన వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో ప్రతి నిత్యం రాత్రి సమయాల్లో కూడా వాహనాలు ప్రయాణిస్తుండటంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పాత ట్రాన్స్‌ఫార్మర్ అయిన ప్పటికీ విద్యుత్ షాక్‌లు, అగ్నిప్రమాదాల ముప్పు కూడా ఉంటుందని గ్రామస్థులు అంటున్నారు. ప్రధాన రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పరిస్థితిని పట్టించుకోకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లేనని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.

నిబంధనల ప్రకారం రహదారి నుంచి 50 ఫీట్ల దూరం పాటించి, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఆ"దిశ"గా చర్యలు తీసుకోక పోవడం తీవ్ర నిర్లక్ష్యంగా మారిందని అంటు న్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, ఆ నిర్మాణాన్ని తొలగించాలని లేని పక్షంలో జరిగే ప్రమాదాలకు కరెంటు అధికారులే బాధ్యత వహించాల్సి స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల భద్రత ను విస్మరించే నిర్లక్ష్య ధోరణిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఇక్కడ కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయలేదని గతంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు దిమ్మెను ఏర్పాటు చేస్తున్నామని ఏఈ ప్రభాకర్ తమ వివరణలో తెలిపారు ఇదే విషయంపై ఆర్ అండ్ బి ఏఈ స్వామి వివరణ కోరగా ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పా టుకు తమ శాఖ నుంచి నోటీసులు ఏం లేవని ఇలా నిర్మించడం నిబంధనలకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. కాంక్రీట్ దిమ్మెను తొలగిం చుటకు చర్యలు చేపడతామన్నారు.

# ఘనంగా గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) సర్వోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**గోపా స్వర్ణోత్సవాలకు వెళ్ళిన గోపా నేతలు.**

**రాజ్యాధికార సాధన కోసం బీసీలు ఐక్యం కావాలి ఉప్పల్ బి ఆర్ ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ గణగాని అంజయ్య గౌడ్.**



**యాదాద్రి, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
హైదరాబాద్‌లో గోపా స్వర్ణోత్సవాలకు యాదాద్రి జిల్లా గౌడ సంఘం నేతలు శుక్రవారం అధిక సంఖ్యలో బయల్దేరి వెళ్ళారు. గౌడ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఉప్పల్ బి ఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ గణగాని అంజయ్య గౌడ్ అన్నారు.గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించడానికి గోపా పని చేస్తుందని, గౌడ కులంలో పుట్టిన ఏ ఒక్కరు పేద వారిగా ఉండొద్దన్నారు.

రాజ్యాధికారం దిశగా బీసీలు ఐక్యం కావాలని గణగాని అంజయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెష నల్స్ అసోసియేషన్ (గోపా) స్వర్ణోత్సవ సంబరాలు శుక్రవారం కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాల్లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి బూర నర్సయ్య గౌడ్ అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొని సుప్రజ హాస్పిటల్స్ సౌజన్యంతో గోపా హెల్త్ కార్డును ఆవిష్కరించారు. అనంతరం అంజయ్య గౌడ్ మాట్లాడుతూ వంద సంత్సరాల తర్వాత ప్రస్తుత తెలంగాణలో కులగణన చేపట్టిందని, అధికారికంగా బీసీలు 56. 36 శాతం ఉన్నట్లు తేలిందన్నారు. కులాలుగా విడిపోతే 2 శాతం, 4 శాతం 5 శాతంగా ఉండటంతో ఏది సాధించలేమని, 56 శాతం బీసీలంతా ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలుగుతామని అన్నారు. కుల అభిమానం ఉండాలి కానీ, కుల పిచ్చి ఉండకూడదని ఆయన సూచించారు. బీసీలు భవి ష్యత్తులో ఎమ్మెల్యేలుగా మరింత ఎక్కువ మంది గెలుపొందే విధంగా చూడాలని, ఆ దిశగా మా వంతు ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. ఏ కులమైనా, సమాజమైనా అభివృద్ధి చెందాలంటే ఆది విద్య ద్వారానే సాధమవుతుందని అన్నారు.

గత 50 సంవత్సరాలుగా సమాజ అభివృద్ధి కోసం గోపా సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. మిగతా సంఘాలతో పోల్చుకుంటే గోపా సంస్థ కొంత వెనుకబడి ఉందనేది వాస్తవమని, మరింత ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏ కులమైన అభివృద్ధి చెందుతుందని, కుల అభివృద్ధి కోసం గోపా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, గణగాని అంజయ్య గౌడ్ డాక్టర్ విజయ్.వి.శ్రీనివాస్ గౌడ్, రఘునాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# క్రిస్మస్ పండుగ సందర్భంగా షైన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్‌కు సన్మానం

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వరంగల్‌కు చెందిన షైన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్ గంపల రాజు కుమార్‌ను ఆలేరులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల సీనియర్ నాయకుడు గ్యార నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాజు కుమార్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యా రంగంలో ఆయన చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీసా కిరణ్, ఎర్ర ప్రశాంత్, పాషా భాయ్, కొంపల్లి సందీప్, ధీరజ్, విజయ్‌లు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్‌లో అనురాగ్ జయంతి బాధ్యతల స్వీకారం

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):**
నూతనంగా ఏర్పడిన జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద



ర్భంగా వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. కార్యాలయ రిజిస్టర్‌లో సంతకం చేసి అనురాగ్ జయంతి తన విధులను ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటైన రాజేంద్రనగర్ జోన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

**దుర్గా దేవాలయం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా**

# అష్టాదశ మహా కలశ పడిపూజ

**కోరుట్ల, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):**
శ్రీ దుర్గా దేవాలయం (కాలేజీ గ్రౌండ్) కోరుట్లలో పాలెం రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ వారి బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప అష్టాదశ కలశ మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించడం





జరిగింది..ఈ కార్యక్రమంలో గురు స్వాములు దగ్గులు నరసయ్య స్వామి, జుంబర్తి రమేష్ స్వామి పాల్గొని దిశ నిర్దేశం చేయడం జరిగింది.ఈ మహా పడిపూజలో అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు, వార్డు ప్రజలను ఉద్దేశించి యోధులు వీరులు జన్మించిన ఈ పుణ్య భూమిలో విష వృక్షపు పండుగలు మనకెందుకని పాశ్చాత్య సంస్కృతిని అనుసరించడం మాని విదేశీయుత మోజులో పడకూడదని తెలుపడం జరిగింది.. సనాతన ధర్మాన్ని అనుసరించి సరైన మార్గంలో పయనించాలని భారతీయ సంస్కృతిని పరిరక్షించడం మనందరి బాధ్యత అని తెలుపుతున్నాం.






## రోగాలకు కేరాఫ్ డ్రెస్‌గా
# డ్రైనేజ్ వాటర్

### దారిపొంటి పోవాలంటే దుర్వాసన భరించాల్సిందే

### కావాలోని బాయి తండా. ఉప్పు గడ్డ తండా గ్రామస్తులు

**మహేశ్వరం, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం. కోర్టు సబ్ రిజిస్టర్. నుండి తండాకు వెళ్లే




ప్రధాన రహదారి అద్వానంగా మారింది అలాగే ఈ రోడ్డు నుంచి నిత్యం రాకపోకలు సాగుతాయి పక్కన ఉన్న కావలోని బై తండా. ఉప్పుగడ్డ తండకు వెళ్లాలంటే ఈ రోడ్డు నుంచి పోవాల్సి వస్తుంది మురికి వాటర్ చెత్త చెదారం కుప్పల్ కుప్పలు పేరుకుపోయి అనేక రకాలుగా చెత్త వేయడంతో దుర్వాసనతో మురికి కాలువ ఎరులై పారుతుంది ఈ రోడ్డు నుండి వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తుంది ఇప్పటికైనా అధికారులు. ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ గుర్తించి దీనిపై చర్యలు తీసుకొని శుభ్రం చేయించాలని గ్రామస్తులు తండావాసులు కోరుతున్నారు..

## బ్యాంక్ కాలని గణేష్ ఉత్సావ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం

**యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) సర్పంచ్, ఉప సర్పంచ్‌కి సన్మానం మండల కేంద్రంలో ని బ్యాంక్ కాలని గణేష్ ఉత్సావ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అయినా బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఆత్మకూర్ సర్పంచ్ గా, పంజాల రామకృష్ణ గౌడ్ రాయిపల్లి ఉప సర్పంచ్ గా, బూడిద శేఖర్ గౌడ్ , బెజ్జరబోయిన నర్సమ్మ వార్డు




మెంబర్లుగా గెలిచినా సందర్భంగా కమిటీ సభ్యులు వారిని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బొబ్బల అంజి రెడ్డి, యూత్ అధ్యక్షులు కొల్లోజు సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు చిత్తరంజన్, ఐలయ్య, దశరథ, కవిత, పద్మ, లక్ష్మి, నర్సయ్య, కర్ణాకర్, మహేష్,నాగరాజు, సిమ్మయ్య, కృష్ణ రెడ్డి, మణెమ్మ, భాస్కర్ మరియు మహిళా, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, పాస్టర్ సత్యనారాయణలకు శాలువాలతో సన్మానం

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
కొండం ఉపేందర్ రెడ్డి కాచారం సర్పంచ్‌గా గెలుపొందిన సందర్భంగా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం దళిత సంఘాల సీనియర్ నాయకుడు గ్యార నరేష్ ఉపేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ




అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆలేరు పాస్టర్ పెండ్యం సత్యనారాయణను కూడా గ్యార నరేష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసా కిరణ్,ఎర్ర ప్రశాంత్,పాషా భాయ్ ,కొంపల్లి సందీప్, ధీరజ్, విజయ్ పాల్గొన్నారు.



# పేదలకు ప్రజలకు అండగా నిలిచేది భారత కమ్యూనిస్టు పార్టీనే..

**మోత్కూరు, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ఆ వర్గాలకు అండగా నిలిచేది భారత కమ్యూనిస్టు పార్టీ నేనని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి , సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పాశికంటి లక్ష్మి నర్సయ్య అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరులోని శ్రీకాంత్ చౌరస్తా వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ( సి.పి.ఐ) 100వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సిపిఐ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో సిపిఐ పార్టీగా ఆవిర్భవించిదని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు భూమికోసం, భుక్తి కోసం, భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించడంతోపాటు తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నేపు వెంకట్ , గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య , సిపిఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, ఏఐటి యుసి మండల కార్యదర్శి జంగ నర్సయ్య, చేనేత సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, గౌలు



సులు యాదగిరి, పెండెం వెంకటేశ్వర్లు,తాడూరు లక్ష్మీ నర్సయ్య, పురుగుల రవి, శ్రీను మానుపాటి సాయిలు , జంగలింగం, గంధమల్ల అంజయ్య, మల్లేష్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

### కొండగడపలో.....

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఉండగడప గ్రామంలో సిపిఐ



శత జయంతి సందర్భంగా ఆ పార్టీ జెండాను మాజీ ఎంపిటిసి పొన్నగాని యాదగిరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖకార్యదర్శి తొంట తిరుపతయ్య, స్థానిక సిపిఐ నాయకులు కొమ్ము రాములు, బోడ సోమ నర్సయ్య , బోనాల మల్లయ్య, మహిళా నాయకురాలు తొంట మాధవి తదితరులు పాల్గొన్నారు.




# హిందువులపై దాడులు ఆపకపోతే ప్రపంచ పటంలో బంగ్లాదేశ్ చిత్రపటం మారిపోతుంది

### విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ హెచ్చరిక

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా భువనగిరి పాత బస్టాండ్ నుంచి జగదేవపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ 1971లో పాకిస్థాన్ చేతిలో దాడులకు గురవుతున్న సమయంలో భారతదేశం బాంగ్లాదేశ్‌కు స్వాతంత్రం ఇప్పించిందని అటువంటివారు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టుగా వ్యవహరిస్తున్నారని దీనికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రపంచ పటంలో బంగ్లాదేశ్ రూపురేఖలు త్వరలోనే మారుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గీస ఆనంద్, ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్ ఉపాధ్యక్షులు సుక్కల శ్రీశైలం యాదవ్,మాతృ శక్తి జిల్లా అధ్యక్షురాలు అరుణ జ్యోతి,కోశాధికారి చామ రవీందర్ సహకార కార్యదర్శి గారిశే శేఖర్ లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేర్ వేణు,ఆకుల అనిల్ పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్. వల్లబోజు సతీష్ రెడ్డబోయిన బాలరాజు బజరంగ్దళ్ మేకల భాను పొన్నాల వినయ్ అవినాష్ మయూర్ దుర్గా వాహిని ప్రణీత సంధ్య శ్రీంజన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, పోతంశెట్టి రవీందర్ నర్ల నర్సింగరావు పడమటి జగన్మోహన్ రెడ్డి చంద మహేందర్ గుప్తా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ పట్టణ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం గణేష్ ఉత్సవ సమితి రత్నపురం శ్రీశైలం మరియు ముఖ్య కార్యకర్తలు హిందుత్వవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 100 సంవత్సరాలుగా భారత గడ్డపై ఎన్నో విరోచిత పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ

### భారత గడ్డపై సిపిఐకు వందేళ్ళు

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):**
1925 డిసెంబర్ 26న కన్పూర్ లో ఆవిర్భవించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఉందని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై నిరంకుశ నైజాం నవాబులను గద్దె దించడానికి మహెూత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐ పార్టీదేనని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.

శుక్రవారం రోజున సిపిఐ 101 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా భువనగిరిలోని జిల్లా కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం శోషణ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా సిపిఐ ఆవిర్భవించింది. వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యానంతరం భూసంస్కరణలు, కార్మిక హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం అనేక ఉద్యమాలకు సిపిఐ నాయకత్వం వహించింది. కార్మిక సంఘాల ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన పార్టీగా సిపిఐ దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది.

ప్రస్తుత కాలంలో కూడా ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ, సామాన్యుల హక్కుల పరిరక్షణకు సిపిఐ అంకితభావంతో పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన్న సబిత, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, నాయకులు బద్దం వెంకట్ రెడ్డి, నరసింహ, వంశీ, కృష్ణా, రమేష్, ముత్యాలు, అంజయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.





# పిల్లి రామరాజు యాదవ్‌కు నాగం వర్షిత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### యాదవులపై దాడి చేస్తే సహించేది లేదు

### జిల్లా అధ్యక్ష పదవి నుండి నాగం వర్షిత్ రెడ్డిని తొలగించాలి

### బిజెపి అదిష్టానం పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

### బిసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన

**నల్లగొండ,డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంట్ కో కన్వినర్ పిల్లి రామరాజు యాదవ్ పై గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో నాగం వర్షిత్ రెడ్డి, అతని అనుచరులు దాడి చేయడం తో పిల్లి రామరాజు పై దాడి చేయడాన్ని నిరసిస్తూ, శుక్రవారం ఉదయం నల్లగొండ పట్టణ కేంద్రంలోని స్థానిక గడియారం సెంటర్లో యాదవ సంఘం, బిసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పాల్గొని మాట్లాడారు. యాదవులపై దాడి చేస్తే సహించేది లేదని, వెంటనే బిజెపి అదిష్టానం జిల్లా అధ్యక్ష పదవి నుండి నాగం వర్షిత్ రెడ్డిని తొలగించాలని, అదేవిధంగా పార్టీ నుండి సస్పెండ్ చేయాలని



డిమాండ్ చేశారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు, దుడుకు లక్ష్మీనారాయణ, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్, మాట్లాడుతూ..నాగం వర్షిత్ రెడ్డి పిల్లి రామరాజు యాదవ్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన లో వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. వర్షిత్ రెడ్డి ఫ్లెక్సీలను దహనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మిర్యాల యాదగిరి, బీసీ జేఏసీ నాయకులు గజ్జి అజయ్ యాదవ్, అల్లి వేణు యాదవ్, నరేష్ గౌడ్, రేణుక, లక్ష్మి, గట్టిగొర్ల సత్యనారాయణ యాదవ్,యాదవ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, గుండబోయిన సురేష్ యాదవ్, కుంటి గొర్ల లింగయ్య యాదవ్, బత్తుల నరేష్ యాదవ్, దొండ మల్లేష్ యాదవ్ పేరం మల్లేష్ యాదవ్ లతో పాటు ఎస్సీ,ఎస్టీ మరియు బీసి సంఘాల నాయకులు బడుగు బలహీన వర్గాలకు నాయకులు విద్యార్థి సంఘాల, మహిళ సంఘాల నాయకులు పెద్ద ఎత్తునా పాల్గోని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# సిపిఐది చారిత్రాత్మకమైన పోరాటం

- సిపిఐ 100 ఏండ్ల ముగింపు బహిరంగ సభ ను విజయవంతం చేయాలని పిలుపు
- కేంద్ర ప్రభుత్వం మతం పేరుతో ఎ విద్వేషాలను సృష్టిస్తుంది
- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం కోసం మహాత్మగాంధీ పేరు మార్చడం జరిగింది
- జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేయాలి
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- నల్లగొండలో సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం





**నల్లగొండ, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** దేశంలో సామ్రాజవాదం, భూస్వామ్య, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలు చారిత్రాత్మకమైనవని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ 101 వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో ఎర్రజెండాను ఎగురావేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. సిపిఐ కాన్పూర్ లో డిసెంబర్ 26 , 1925 లో ఆవిర్భవించి రైతు, కార్మిక, విద్యార్థి, యువకుల, మహిళా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తు అనేక నిర్బంధాలు, జైలు జీవితాలు సైతం లెక్కచేయకుండా అలుపెరుగని పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు, ఎంతోమంది అమరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని పేర్కొన్నారు. సిపిఐ 100 ఏండ్లు ముగింపు బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో జనవరి 18 వ తేదీన లక్షలాది మంది తో జరిగితుందని, ఈ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎలాంటి పోరాట చరిత్ర లేని బిజెపి నేడు కేంద్రంలో అధికారంలో ఉండి ప్రజాస్వామ్యని కూని చేస్తూ, పౌరవ హక్కులను కాలరాస్తూ, దేశంలో అశాంతికి గురి చేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలు, శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ అడవులలో క్రూర మృగాల కంటే హీనంగా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను చంపడం దారుణం అన్నారు.

దేశంలో పెరిగిపోతున్న, నిరుద్యోగ, ఆర్థిక అసమానత్వాలను నిర్మూలన చేయవలసిన కేంద్ర ప్రభుత్వం మతం పేరుతో విద్వేషాలను సృష్టిస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో కరువు విలయతాండవం చేస్తుంటే వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఆనాడు యూపీఏ ప్రభుత్వం పై కమ్యూనిస్టులు ఒత్తిడి తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే దాన్ని నిర్వీర్యం చేయడం కోసం మహాత్మగాంధీ పేరు మార్చడం జరిగింది అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గత పది ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తుందని ఆశిస్తే నిరాశ మిగిలించిందని కాంగ్రెస్ పాలన పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి,బొల్లుగూరి నర్సింహా, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి,శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య,పట్టణ సహాయ కార్యదర్శి వి లెనిన్, నాయకులు ముండ్ల ముత్యాలు, మదర్, యూసుఫ్, ఐతరాజు శంకర్, దోటి పండరి,అక్కలయ్య,విజయ, పార్వతి, గౌస్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను
# వ్యతిరేకిస్తూ నల్లజెండాలతో నిరసన

**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యమై పనులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది**

**గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకొస్తామని హెచ్చరిక**



**నల్లగొండ, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర నల్లజెండాలతో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన సందర్భంగా కనీస మద్దతు ధర చట్టం చేస్తామని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చి, దొడ్డిదారిన అమలు చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. స్వాతంత్రానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేసి విబిజి రాంజీ అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని దీని ద్వారా రాష్ట్రాలకు 40 శాతం నిధులు వాటా ఉండాలని చెప్పడం వలన ఈ పథకం నిర్వీర్యమై పనులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు ,వ్యవసాయ కార్మికులు కార్మికులు కు ఉన్న కొద్దిపాటి హక్కులను కూడా తొలగించి, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా తెస్తున్న చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని దశలవారీగా జనవరి 19 కార్మిక కర్షక మైత్రి దినోత్సవం వరకు గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకొస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ బొజ్జ చిన్న వెంకులు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సంఘాల నాయకులు గంజి నాగరాజు మన్నెం బిక్షం, పోలే సత్యనారాయణ సర్దార్ అలీ కట్ట అంజయ్య, బొల్లు రవీందర్, గంజి రాజేష్, ఆవుల అనురాధ, సల్లోజు విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న
# కేంద్ర బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య**




**భువనగిరి టౌన్,డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను,రైతులకు దేశానికి నష్టం కలిగించే విద్యుత్ సవరణ చట్టం మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని , ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా నిధులలో కొత విధించిందని మోడీ విధానాలకు తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులకు,ప్రజలకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య గారు పిలుపినిచ్చారు.

శుక్రవారం రోజున ఆల్ ఇండియా కమిటి పిలుపు మేరకు సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల అధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలో రైతు బజార్ వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య గారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ అమలు కోసం నవంబర్ 21 న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని,మరోవైపు విద్యుత్ సవరణ పేరుతో బిల్లు తీసుకొచ్చారని దీనివలన రైతులు సబ్సిడీ పొందే అవకాశాలు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విభి జి రామ్ జి పేరుతో మార్పు చేశారని కేంద్ర ప్రభుత్వం గతంలో 90% నిధులు కేటాయిస్తే ప్రస్తుతం 60 శాతానికి పరిమితం చేసి మిగతా 40 శాతాన్ని రాష్ట్రాలపై రుద్దుతూ ఉపాధి పథకాన్ని క్రమంగా ఎత్తివేసే కుట్రలో భాగంగానే బిజెపి ఈ నాటక మాడుతుందని విమర్శించారు. భీమా రంగంలో 100% ఎఫ్డిఐ లకు వెసులుబాటు కల్పిస్తూ సబ్కా భీమా సబీ రక్ష అనే పేరుతో భీమా చట్టాల బిల్లు తీసుకొచ్చిందని ఇది ఉద్యోగులకు లబ్ధిదారులకు అత్యంత ప్రమాదకరమైనదని కేవలం భీమా కంపెనీల పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేటివని దేశ ప్రజలకి తీవ్ర నష్టదాయకమని తెలియజేశారు. ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి అయ్యే న్యూక్లియర్ ను ప్రైవేటు పరం చేసే కుట్రలో భాగంగానే న్యూక్లియర్ సేఫ్టీ ఎకౌంటబిలిటీ మరియు సార్వభౌమాధికారం అనే పేరుతో బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు.


నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలు కార్మికులు, రైతులు, ఉద్యోగులు పేద ప్రజలపై ఏకకాలంలో దాడి చేస్తున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన ఉద్యమం నిర్మించడం కోసం ప్రజా సంఘాలు సమయతమవుతున్నాయని అందులో భాగంగా దేశవ్యాపితంగా జనవరి 19 న జరిగే కార్మిక కర్షక ఐక్యత ర్యాలీలో కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ విధానాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నరసింహ,సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటి రెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్,మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, ప్రజా సంఘాల నాయకులు దాసరి పాండు, బూరుగు కృష్ణా రెడ్డి, గుంటొజు శ్రీనివాస చారి, యండి పాషా,సిరిపంగి స్వామి,మాయ కృష్ణ,దయ్యాల నరసింహ, బొలగాని జయరాములు,గణ పతి రెడ్డి,కోట రామచంద్రా రెడ్డి,మద్దెల రాజయ్య,రాగీరు కృష్ణయ్య ,బొడ్డుపల్లి వెంకటేశం, గంగ దేవీ సైదులు, యం ఎ ఏక్బాల్ ,గడ్డం వెంకటేష్, బల్గురి అంజయ్య, వనం ఉపేందర్ తది తరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**జి ఓ నెం.252ను సవరించాలి**

**తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ డిమాండ్**



**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ అన్నారు. మండల కేంద్రంలోని పిఆర్‌జి గార్డెన్‌లో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడిసాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం నూతన అక్రిడెషన్లో కోసం జారీ చేసిన జిఓనెం.252ను తక్షణమే సవరించాలని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతు ఈ జీవో ద్వారా జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిబంధనలు ఉన్నాయని తక్షణమే తొలగించాలని లేకపోతే జర్నలిస్ట్ లకు తీవ్రమైన నష్టం కలుగుతుందని తెలిపారు.మరియు ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.కాజా పసియుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు యండి ఖదీర్, బీబీనగర్ మండల అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్,ప్రధాన కార్య దర్శి మంచాల అనిల్, ఉపాధ్యక్షులు బక్కన నరసింహ, కోశాధికారి మూర్తిగళ్ళ శివ, కార్యవర్గ సభ్యులు ఎండీ. మిస్బా, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం వార్డ్ మెంబర్లకు సన్మానం

**చౌటుప్పల్, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేర్మట గ్రామంలోనూతనంగా ఎన్నికైన సిపిఎం వార్డు మెంబర్లు 9వ వార్డు మెంబర్ జెర్రిపోతుల ధనంజయను, ఆరో వార్డు మెంబర్ బల్లెం కవిత స్వామి లను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేర్మట గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని స్ఫూర్తిదాయకమైన పాలన అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు ఆయన సూచించారు.నేర్మట గ్రామంలో సర్పంచ్ ను సిపిఎం వార్డ్ మెంబర్లను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి, జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, బుర్కల నవీన్ గౌడ్, స్వామి,కొత్తపల్లి లక్ష్మమ్మ, సోనగోని నరసింహ, నరసింహ, వెంకన్న, యాదయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధం

**- వట్టిపల్లి సందీప్ బ్రాహ్మణపల్లి వాసి..**

**సుద్దాల బ్రాహ్మణపల్లి స్వాతంత్ర ఎంపీటీసీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తాను ఆశీర్వదించండి.**



**గుండాల, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** స్వతంత్ర ఇండిపెండెంట్ అభ్యర్థి బిసి వాదంతో ముందుకు అనునిత్యం ప్రజాసేవలో పేదరికంలో పుట్టడం శాపం కాదు అది పేదల బాధలు తెలుసుకోవడానికి అది ఒక సోపానమే ప్రజాసేవ ధ్యేయంగా ప్రయాణం ముందుకు కొనసాగిస్తాను. నేను పుట్టిన పేదింటి కోసం పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తాను నా నేపథ్యం వట్టిపల్లి సందీప్ బ్రాహ్మణపల్లి వాసి నేను ప్రజాసేవ ద్వారానే సబ్బండ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మీ అందరి ఆశీర్వాదంతో ఎంపీటీసీ అభ్యర్థిగా మీ సేవకు మీ ఆశీర్వాదానికి సిద్ధమవుతున్నాను సదా నాపై మీ ఆశీర్వాదాలు ఉంటాయని కోరుకుంటున్నానని అన్నారు.

## యూరియా, పత్తి ఆన్లైన్ బుకింగ్
# విధానాన్ని రద్దు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** యూరియా, పత్తి ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం ఈరటి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువు రానటువంటి రైతులు ఆన్లైన్ బుకింగ్ విధానం ఏ రకంగా చేస్తారో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుకు నష్టం కలిగించే మూడు నెలల చట్టాలను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ ను ప్రైవేటుకరించే విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వం లోని అధికారాలను కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవడాన్ని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా




వ్యతిరేకించారు. కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడం సరైనది కాదు అని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్– గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ బిల్లు, 2025 జి ఆర్ఎఎంజి ను రద్దు చేయాలని ఆయన అన్నారు.నిత్యవసర సరుకుల నియంత్రించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందన్ని, దీనివల్ల పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకు, బహుల జాతి ఎరువుల కంపెనీలకు కేంద్ర ప్రభుత్వ విధానాలు అనుకూలంగా ఉన్నాయని ఆయన అన్నారు. పేదల సంపదను పెద్దలకు దోచి పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన అన్నారు. వామపక్ష మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, సిపిఎం శాఖ సభ్యులు కొత్తపల్లి లక్ష్మమ్మ, వెంకన్న, యాదయ్య, నరసింహ, మహేష్, స్వామి, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ కాంపిటేషన్‌లో
# సత్తా చాటిన కోరుట్ల యువకులకు మెడల్స్

**కోరుట్ల, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ లోని జిహెచ్ఎంసి స్పోర్ట్స్ గ్రౌండ్స్ లో గురువారం రోజున అటల్ బిహారి వాజపేయి స్పోర్ట్స్ లీగ్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ కంపిటేషన్ లో జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న కోరుట్ల కు సంబంధించిన యువకులు పలు మెడల్స్ సాధించారు. అందులో మాస్టర్ 1 కేటగిరి లో ఊరుమడ్ల మహేష్ (చరణ్ ) గోల్డ్ మెడల్, సీనియర్ కేటగిరి లో కల్లెడ రోహిత్ సిల్వర్ మెడల్,సబ్ జూనియర్ కేటగిరి లో ఊరుమడ్ల మన్విత్ బ్రాంజ్ మెడల్, జూనియర్ కేటగిరి లో వల్గొటి చందు ఐదవ స్థానం లో గెలుపొందారు. ఇంతటి విజయం సాధించిన యువకులను పలువురు అభినందించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# 'నాకు ఎమోషనల్ డే'..




### తనయుడి సక్సెస్‌పై సాయికుమార్

తన కుమారుడు, నటుడు ఆది విజయంపై హర్షం వ్యక్తం చేశారు సాయి కుమార్. ఆది నటించిన 'శంబాల' సక్సెస్‌కు ఎమోషనల్ అయినట్లు పేర్కొన్నారు. ఈ సినిమా గురువారం విడుదలైన సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ''ఇది నాకు ఎమోషనల్ డే. ఆది తొలి సినిమా 'ప్రేమ కావాలి' ఫస్ట్ డే ఫస్ట్ షో విజయనగరంలో చూశాక పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నా. ఇప్పుడు 'శంబాల'కూ హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. నేను ఈ మూవీ లోగో ఉన్న టీషర్టు వేసుకుని, చిన్న పిల్లాడిలా హైదరాబాద్‌లోని పలు థియేటర్లకు వెళ్లా. అక్కడ తెలిసిన వారంతా 'సర్.. అబ్బాయి విజయం సాధించాడు' అంటుంటే ఎంతో ఆనందపడ్డా. ఓ థియేటర్ వద్ద ఎమోషనల్ అయ్యా. ఆది సక్సెస్ కోసం అందరం ఎదురుచూశాం. మధ్యలో కొన్ని మంచి సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ఫలితం దక్కలేదు. విడుదలైన అన్ని ప్రాంతాల్లోనూ 'శంబాల' విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. విషెస్ మెసేజ్‌లు మాకు ఇంకా వస్తూనే ఉన్నాయి. కొందరు తమదైన శైలిలో రివ్యూలు పంపిస్తున్నారు. ఇందులోని పలు అంశాల గురించి చర్చించుకుంటున్నారు'' అని సాయికుమార్ పేర్కొన్నారు.



## మెగా విక్టరీ మాస్ సాంగ్ వచ్చేస్తోంది..!

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఇక ఈ సినిమా నుండి ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, సాంగ్స్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచాయి.
అయితే, తాజాగా ఈ సినిమా నుండి మరో సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఈ చిత్రం నుండి బిగ్గెస్ట్ సెలబ్రేషన్‌గా 'మెగా విక్టరీ మాస్ సాంగ్'కు సంబంధించిన అప్డేట్‌ను ఇవ్వనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ అప్డేట్‌ను నేడు (26)న ఇవ్వబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. దీంతో ఈ మెగా విక్టరీ మాస్ సాంగ్ ఎప్పుడెప్పుడు వస్తుందా.. ఈ సాంగ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. విక్టరీ వెంకటేష్ ఓ క్యామియో రోల్ చేస్తుండగా స్టార్ బ్యూటీ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.

# భైరాన్‌పల్లిలో ఎమోషనల్ వార్ డ్రామా!

ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో రోషన్, అనశ్వర రాజన్ హీరోహీరోయిన్లుగా వచ్చిన సినిమా ఛాంపియన్. కాగా ఈ చిత్రం ఈ రోజు విడుదల అయింది. మరి ప్రేక్షకులను ఈ చిత్రం ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం ! హైదరాబాద్ కి స్వాతంత్ర్యం రాకముందు ఈ కథ మొదలవుతుంది. సికింద్రాబాద్‌లో మైఖేల్ (రోషన్) ఔత్సాహిక ఫుట్‌బాల్ క్రీడాకారుడు. లండన్ కి వెళ్లి అక్కడే తనకు ఇష్టమైన ఫుట్ బాల్ ఆడాలని కలలు కంటాడు. మరోవైపు భైరాన్‌పల్లి గ్రామంలో రజాకార్లు దాడులు చేస్తూ ఉంటారు. వారి దాడులను ఆ గ్రామ ప్రజలు తిప్పి కొడుతూ ఉంటారు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో మైఖేల్ తెలంగాణ ప్రాంతంలోని ఉద్యమాలకు పుట్టినిల్లు భైరాన్‌పల్లి గ్రామానికి వస్తాడు. అక్కడే 15 రోజులు పాటు ఉండాల్సి వస్తోంది. అక్కడ జరిగిన సంఘటనలు మైఖేల్ జీవితాన్ని ఎలాంటి మలుపు తిప్పాయి ?, అంతర్జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్




క్రీడాకారుడు కావాలని కలలు కన్న మైఖేల్ ఉద్యమకారుడిగా ఎందుకు మారాడు ?, చివరకు మైఖేల్ సాధించింది ఏమిటి ?, దానికి స్ఫూర్తిగా నిలిచిన అతని తండ్రి కథ ఏమిటి ?, మొత్తానికి భైరాన్‌పల్లి గ్రామంలో రజాకార్లు జరిపిన దమనకాండపై ఆ గ్రామస్థులు ఎలా ఎదురుదాడి చేశారు ? అనేది మిగిలిన కథ. 1948 ప్రాంతంలో భైరాన్‌పల్లి గ్రామంలో రజాకార్లు జరిపిన దమనకాండపై ఆ గ్రామస్థులు ఎదురుదాడి జరిపారు అనే కోణంలో సాగిన ఈ సినిమా.. ఆ చారిత్రాత్మక విషాద సంఘటనలను కళ్లకు కట్టినట్టు చూపించింది. డైలాగ్స్ పరంగా, సన్నివేశాల పరంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. చారిత్రాత్మక కథకు అనుగుణంగా పాత్రల తీరును, కథా నేపథ్యాన్ని చూపించిన విధానం కూడా బాగుంది. అలాగే, ఈ సినిమాలో అప్పటి సామాజిక కోణాలతో పాటు స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌తో వచ్చిన ఎమోషన్స్, వార్ సీక్వెన్స్ కూడా బాగున్నాయి. ఈ సినిమాలో హీరోగా నటించిన రోషన్ తన పాత్రకు తగ్గట్లు బాగా నటించాడు. తన యాక్షన్ అండ్ లుక్స్‌తో అద్భుతంగా మెప్పించాడు. హీరోయిన్ అనశ్వర రాజన్ తన రియలిస్టిక్ యాక్టింగ్ తో ఆకట్టుకుంది. అలాగే, మరో కీలక పాత్రలో నటించిన మురళీ శర్మ కూడా చాలా బాగా నటించారు. ఇక ప్రత్యేక పాత్రలో కళ్యాణ్ చక్రవర్తి నటన పాత్రకు తగ్గట్టు ఆకట్టుకుంది. విలన్ గా నటించిన సంతోష్ ప్రతాప్, ఇక అర్చన, రచ్చ రవితో పాటు మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగా నటించారు.



## మీరు అసూయ పడుతూనే ఉండండి..
# అనసూయ లేటెస్ట్ పోస్ట్

తాను ఏ విషయంలోనైనా బాధ పడకుండా బలంగా ముందుకు సాగుతానని నటి అనసూయ అన్నారు. హీరోయిన్‌ల దుస్తులపై శివాజీ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. తన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే క్రమంలో అనసూయ పేరును ప్రస్తావించగా ఆమె వరుస పోస్ట్‌లతో స్పందించారు. ఈ క్రమంలో తాజాగా ఎక్స్ వేదికగా కొన్ని పోస్ట్‌లు పెట్టారు. "ప్రస్తుతం జరుగుతోన్న దాన్ని పక్కనపెడితే.. నేను ఏ విషయంలోనైనా నా అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తాను. దేనికీ ప్రభావితం కాకుండా ధైర్యంగా నిలబడతాను. ఎన్నో ఏళ్ల నుంచి సమాజంలో నిర్లక్ష్యం చేసిన అంశాన్ని అర్థమయ్యేలా చెప్పి, దానిపై పోరాటం చేయడమే నా ఉద్దేశం. ఎన్ని జరిగినా చెప్పింది చేయడానికి నేను ఎప్పుడూ కట్టుబడి ఉంటాను. మీరు అలా అసూయపడుతూనే ఉండండి.. మేం మరింత శక్తిమంతంగా, ఆకర్షణీయంగా ముందుకుసాగుతాం" అని అనసూయ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.
జరుగుతున్నదాన్ని చెప్పడం చేతకాక కొందరు తన వయసు గురించి ప్రస్తావిస్తున్నారని ఆమె అసహనం వ్యక్తంచేశారు. తాను ఫిట్‌గా, గ్లామరస్‌గా ఉన్నానని చెప్పారు. పాత తరం ఆలోచనలను మనం ముందుకుతీసుకెళ్లాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడ్డారు.

# వెండితెరపై పారుతున్న రక్తపుటేర్లు



'కాలే మంటల్లో ఉండే ఎరుపు కన్నా.. పారే రక్తంలో ఉండే ఎరుపే అందంగా ఉంటుంది' అంటాడు 'సలార్'లో పృథ్వీరాజ్ సుకుమారన్. ప్రస్తుతం సినిమాల ట్రెండ్ చూస్తుంటే వెండితెర రక్తసిక్తమవుతోంది. తెరపై కోత ఎంత వైలెంట్‌గా ఉంటే, సినిమా అంత వైబ్రెంట్‌గా ఉంటుందని దర్శకులు భావిస్తున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధనా' గ్లింప్స్ విడుదలైంది. విజయ్ దేవరకొండ కత్తితో విజృంభించాడు. ఎదురొచ్చిన రౌడీలను చెరకు గడలు నరికినట్టు నరుక్కుంటూ పోయాడు. మరుసటి రోజే 'మైసా' అంటూ రష్మిక తుపాకీతో దడదడలాడించింది. వీరిద్దరి సినిమాలకు సంబంధించిన గ్లింప్స్ చూసి, నెటిజన్లు సైతం ఆశ్చర్యపోతున్నారు. 'రా అండ్ రస్టిక్'గా ఉన్నారంటూ కితాబిస్తుంటే, మరికొందరు 'వైలెంట్ కపుల్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇది ఇక్కడితో అయిపోలేదు. 2026లో మరింత వైలెంట్‌గా ఉండబోతోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న అనేక చిత్రాల నేపథ్యం అదే. పక్కింటి కుర్రాడిగా ఉన్న ముద్రను నెమ్మదిగా చెరిపేసుకుని, మాస్ హీరోగా అవతరించే పనిలో ఉన్నారు నాని. ఆయన నటించిన 'దసరా'తో ఓ మెట్టు ఎక్కారు. ఆ తర్వాత వచ్చిన 'హిట్ 3'ని ఫ్యామిలీతో చూడొద్దని ఆయనే స్వయంగా చెప్పారంటే నాని అడుగులు ఎటువైపు పడుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇక 'దసరా'కు మించి 'ప్యారడైజ్'లో 'జడల్'గా నాని విజృంభణ ఉండటం ఖాయమని ప్రచార చిత్రాలు చెబుతున్నాయి. దీనికి కూడా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తుండటంతో ఆ అంచనాలు రెట్టింపవుతున్నాయి. తాజాగా రవిబాబు నుంచి మరో వైవిధ్య కథ రాబోతోంది. 'రేజర్' పేరుతో విడుదల చేసిన వీడియోలో మనుషుల్ని కూరలు కోసినట్లు కోసేస్తున్నారు. హాలీవుడ్ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌లకే కొత్త పాఠాలు చెప్పేలా రవిబాబు విజన్ ఉంది. సందీప్ వంగా 'యానిమల్'లో వైలెన్స్ చూశాం. ఇప్పుడు ప్రభాస్ 'స్పిరిట్'తో అది పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక బాలీవుడ్‌లో 'ధురంధర్ 2' వంటి వాటి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.
'జనం కోరేది మనం సేయడమా.. మనం చేసేది జనం చూడడమా' అంటాడు 'పాతాళ భైరవి'లో మాంత్రికుడు. ఎప్పటికప్పుడు ట్రెండ్ మారిపోతోంది. వెబ్‌సిరీస్‌లతో ప్రేక్షకులు ఘాటుదనానికి బాగానే అలవాటుపడ్డారని దర్శకనిర్మాతలు అంటున్నారు. 'రౌడీ జనార్ధనా' గ్లింప్స్ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఇంత రక్తపాతం అవసరమా' అని అడిగితే 'ప్రస్తుతం బ్లాక్ బస్టర్ అవుతున్న సినిమాలన్నీ ఎలాంటివో చూస్తున్నాం. అవే వాళ్లకు నచ్చుతున్నాయి. వాళ్ల దారిలో వెళ్లకపోతే, మా దారి మేము వెతుక్కోవాల్సి వస్తుంది. ట్రెండ్ ఫాలో అవ్వకపోతే, మనం వెనకబడిపోతాం' అంటున్నారు. కంటెంట్ డిమాండ్ చేస్తోందంటూ మోతాదు గట్టిగానే దట్టిస్తున్నారు. కథలో, నటనలో వైలెంట్ ఉంటే బాగుంటుందని కానీ, సినిమాయే వైలెంట్ గా ఉంటే, ప్రేక్షకులు సైలెంట్ అయిపోతారు యువ దర్శకులారా..!

# 'జైలర్ 2'లో షారుక్ ఖాన్

రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన చిత్రం 'జైలర్'. బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకున్న ఈ సినిమా ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడొస్తున్న సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి రెట్టింపు చేశారు. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'జైలర్ 2' భారీ స్థాయిలో రానుందన్నారు. ఇందులో మోహన్‌లాల్, షారుక్ ఖాన్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్‌లు అతిథిపాత్రల్లో కనిపించనున్నట్లు తెలిపారు. దీంతో షారుక్ ఇందులో ఉన్నట్లు ఎన్నోరోజుల నుంచి వస్తోన్న వార్తలకు బలం చేకూరినట్లైంది.
తన పాత్ర గురించి ఇటీవల శివరాజ్‌కుమార్ కూడా మాట్లాడారు. "మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుంది. పార్ట్2లో నా పాత్ర నిడివి మొదటి భాగంతో పోలిస్తే ఎక్కువ. కొన్నిరోజులు షూటింగ్‌కు కూడా హాజరయ్యాను. జనవరిలో మిగిలిన షూటింగ్ పూర్తి చేస్తాను" అని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ 12న 'జైలర్ 2'ను (Jailer 2) విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.





# శ్రుతి పాట

'తలైవాన్ తలైవి', 'ఏస్' లాంటి చిత్రాలతో ఇటీవలే తెరపై సందడి చేశారు తమిళ హీరో విజయ్ సేతుపతి. ప్రయోగాత్మక పాత్రలతో ప్రేక్షకుల్ని మెప్పించే ఆయన ఖాతాలో 'ట్రైన్' అనే సినిమా ఉన్న సంగతి తెలిసిందే. మిస్కిన్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రుతిహాసన్ కథానాయికగా నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి మొదటి సింగిల్‌ను విడుదల చేసింది చిత్రబృందం. 'కన్నకుళికారా..' అంటూ సాగుతున్న ఈ పాటను శ్రుతిహాసన్ స్వయంగా ఆలపించడం విశేషం. మిస్కిన్ కంపోజ్ చేసిన ఈ పాట భావోద్వేగభరితంగా సాగుతూ ఆకట్టుకుంటోంది. నరేన్, సంపత్ రామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైవిధ్యమైన కథాంశంతో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు, త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**